www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 94 | హైదరాబాద్ | ఆదివారం | 22-06-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## హైడ్రా ఏర్పడకముందు చేపట్టిన నిర్మాణాల జోలికెళ్లం

**సిద్దిపేట పవర్, తెలంగాణ బ్యూరో:**

సొంతింటి కలను సాకారం చేయడంలో బ్యాంకర్ల పాత్ర కీలకమైందని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. ఇల్లు కొనేందుకు రుణాలిచ్చే ముందు అన్ని విధాలా సరి చూసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ వాల్యుయర్స్, రిజిస్టర్డ్ వాల్యుయర్స్ ఫౌండేషన్, IOV హైదరాబాద్ బ్రాంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ట్రాన్స్‌ఫర్‌మేటివ్ ఎరాలో వాల్యుయేషన్' అంశంపై జరిగిన జాతీయ సదస్సులో రంగనాథ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.


గతేడాది జులై 19న హైడ్రా ఏర్పడిందని.. అంతకుముందు వెలసిన నివాస ప్రాంతాలతో పాటు, అనుమతులు పొంది నిర్మాణ దశలో ఉన్న వాటి జోలికి వెళ్లబోమని స్పష్టం చేశారు. హైడ్రా ఏర్పాటైన తర్వాత నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామన్నారు. హైడ్రా అంటే కూల్చివేతలు కాదు.. పర్యావరణ హితమైన నగరాభివృద్ధికి దోహదం చేసే సంస్థగా అందరూ గుర్తిస్తున్నారని వివరించారు. సుస్థిర వ్యాపారానికి హైడ్రా దోహదం చేస్తోందని అందరూ గ్రహిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి మోసాలకు ఆస్కారం లేకుండా సొంతింటి కలను సాకారం చేయడంలో రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, ఆ ఇంటికి



రుణాలు ఇచ్చే అర్థిక సంస్థలు కూడా బాధ్యత వహించాలని రంగనాథ్ సూచించారు.

# కావేరి కోసం బనకచర్ల డ్రామా!

- ఎన్‌డీఎస్ఏ నివేదిక ముందే మేడిగడ్డపై కుట్రలు
- 6నెలల కిందే అవసరం లేదన్న ఎన్‌డబ్ల్యూడీఏ
- ఇచ్చంపల్లి దగ్గర బరాజ్ కోసం ఢిల్లీలో మంతనాలు
- మేడిగడ్డ రిపేరుపై ముందుకుపోవద్దని నిర్ణయం
- బీఆర్ఎస్ పోరు, 'నమస్తే' కథనాలతో వెనుకడుగు
- బాబును రంగంలోకి దింపి కావేరీ లింకుకు ప్రాణం
- తెలంగాణకు అన్యాయంపై మళ్లీ బీఆర్ఎస్ యుద్ధం
- ప్రజల దృష్టి మళ్లించేందుకు తెరపైకి 'అఖిలపక్షం'
- ప్రతిపక్ష ఎంపీలు లేకుండానే ఢిల్లీకి సీఎం, ఉత్తమ్
- బనకచర్లపై చర్చిద్దామంటూ మోకరిల్లిన ప్రభుత్వం



గారడి చేస్తుండ్రు.. గడిబిడి చేస్తుండ్రు.. తొండికి దిగితుండ్రు.. మొండికి పోతుండ్రు.. బేమాను నాయకులూ.. భేతాళ మాంత్రికులు.. తెలంగాణను ఆగం చేసేందుకు మనోళ్లతో, మన కంట్లోనే పొడిపించేలా జాతీయ పార్టీలు ఆడే రాజకీయక్రీడలు ఎలా ఉంటాయనేది ఉద్యమ నేతగా కేసీఆర్ దశాబ్దమున్నర కిందటే పాట రూపంలో చెప్పారు.ఇప్పడదే జరుగుతున్నది.

**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

తమిళనాడులోని కావేరీ బేసిన్‌కు గోదావరి జలాలను తన్నుకుపోవాలనే మోదీ ప్రభుత్వం వ్యూహం పన్నగా, రేవంత్‌రెడ్డి, చంద్రబాబు సహకరిస్తూ తెలంగాణ ప్రజలను దగా చేస్తున్నారు. తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు సమీపించేకొద్దీ గోదావరిలో తెలంగాణ గడ్డకు అన్యాయం ముసురుకుంటున్నది. ప్రాంతం, రైతుల భవిష్యత్తు వంటివేవీ పట్టించుకోకుండా కేవలం రాజకీయం, ఓట్లు ప్రాతిపదికన గోదావరిజలాలపై ముగ్గురూ సమిష్టిగా, క్రమబద్ధంగా త్రిముఖ వ్యూహంతో నాటకం ఆడుతూ రక్తి కట్టిస్తున్నారు. ఈ క్రమంలో మేడిగడ్డ బరాజ్‌ను కాలగర్భం లో కలిపేయాలన్న వారిఉమ్మడి లక్ష్యం వేగంగా అమలవుతున్నది. బరాజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) విచారణ కొనసాగుతున్న సమయంలోనే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధీనంలోని 'నేషనల్ వాటర్

మిగతా 3వ పేజీలో

## గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ భ్రష్టుపట్టింది

- బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్న మంత్రి పొంగులేటి
- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు
- మొత్తంగా 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 67 వేల వినతులు
- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



## కౌశిక్ అరెస్ట్ పై హరీశ్ స్పందన...

కేటీఆర్ ను కూడా ఇబ్బంది పెడుతున్నారంటూ మండిపాటు

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్
- ఇది కక్ష సాధింపు చర్యేనన్న మాజీ మంత్రి హరీశ్‌రావు
- రేవంత్ సర్కార్‌పై హరీశ్‌రావు తీవ్ర విమర్శలు





### జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్‌లో భారీగా బదిలీలు

- జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్‌లో భారీగా బదిలీలు
- ఖాళీగా ఉన్న పోస్టింగ్‌లతో పాటు పలువురు ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్ల బదిలీలు
- పారదర్శకత కోసం మార్పులు

## ధోనీ రికార్డు తెరమరుగు

- ఇంగ్లాండ్‌తో లీడ్స్ టెస్టులో రిషబ్ పంత్ అద్భుత శతకం
- 146 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో సెంచరీ పూర్తి
- టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్‌గా ధోనీ రికార్డు బద్దలు
- ఇంగ్లాండ్‌లో మూడు టెస్టు సెంచరీలు చేసిన ఏకైక విదేశీ వికెట్ కీపర్ పంత్



## గిరిజన మహిళపై దాడి.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్

- బూర్గంపాడులో గిరిజన మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్
- ఇది ముఖ్యమంత్రి పాలన తీరుకు నిదర్శనమని విమర్శ
- ఇలాంటి సీఎం ఉంటే రాజ్యాంగం ఎలా అమలవుతుందని ప్రశ్న
- రాహుల్, ప్రియాంక, ఖర్గేలకు కేటీఆర్ సూటి ప్రశ్నలు
- దేశ మహిళలకు ఇదేనా కాంగ్రెస్ ఇచ్చే గౌరవమని నిలదీత



### సీసీటీవీ ఫుటేజీని విడుదల చేయలేమన్న ఈసీ..

- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సీసీ ఫుటేజీలను బహిర్గతం చేయాలని విపక్షాలు డిమాండ్..
- అలా చేయడం చట్టవిరుద్ధం.. ఓటర్ల గోపత్యకు భంగం కలిగించినట్లు అవుతుంది: ఎన్నికల సంఘం..
- సీసీ ఫుటేజీ ఇవ్వడం కుదరదని తెలిపి ఈసీ.. తీవ్రంగా మండిపడిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ..



## కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేశాడు... ఆయనను దేశం దాటించే ప్రయత్నం జరిగింది

- కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్, హరీశ్ పై బల్మూరి వెంకట్ ఆగ్రహం
- పైసల కోసమే కౌశిక్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపణ
- బనకచర్ల విషయంలో కేటీఆర్, హరీశ్ లకు బల్మూరి సవాల్



### గత ప్రభుత్వంలో రెవెన్యూ వ్యవస్థ

# భ్రష్టుపట్టింది

- బీఆర్ఎస్ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందన్న మంత్రి పొంగులేటి
- రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వెల్లడి
- మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా 10,725 రెవెన్యూ సదస్సులు
- మొత్తంగా 8.58 లక్షల దరఖాస్తులు స్వీకరణ
- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 67 వేల వినతులు
- దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశం



**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రెవెన్యూ వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టిందని, దానిని ప్రక్షాళన చేసి పారదర్శకమైన పాలన అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిసిన నేపథ్యంలో శనివారం ఆయన హైదరాబాద్‌లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది ఏప్రిల్ 14న 'భూ భారతి' చట్టాన్ని ఆవిష్కరించారని, ఈ చట్టాన్ని దశలవారీగా అమల్లోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా మూడు విడతల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు వివరించారు.

మొదటి విడత ఏప్రిల్ 17 నుంచి 30వ తేదీ వరకు నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టగా, రెండో విడతలో మే 5 నుంచి 28 వరకు 28 మండలాల్లో, మూడో విడతలో జూన్ 3 నుంచి 20 వరకు మిగిలిన ప్రాంతాల్లో సదస్సులు విజయవంతంగా పూర్తి చేశామన్నారు.

ఈ మూడు విడతల్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 593 మండలాల్లో 10,725 రెవెన్యూ సదస్సులను నిర్వహించామని, వీటి ద్వారా ప్రజల నుంచి 8.58 లక్షల దరఖాస్తులు అందాయని మంత్రి వెల్లడించారు. అత్యధికంగా ఖమ్మం జిల్లాలో 67 వేల దరఖాస్తులు రాగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 61 వేలు, వరంగల్‌లో 54 వేలు, జయశంకర్ భూపాలపల్లిలో 48 వేలు, నల్గొండ జిల్లాలో 42 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు పేర్కొన్నారు.

రెవెన్యూ సదస్సులకు ఒకరోజు ముందే ఆయా గ్రామాల్లో రైతులకు, ప్రజలకు ఉచితంగా దరఖాస్తు ఫారాలను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఎమ్మార్వోల ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, రెవెన్యూ అధికారులే ప్రజల వద్దకు వెళ్లి ఎలాంటి రుసుము తీసుకోకుండా దరఖాస్తులు స్వీకరించారని వివరించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తుకు రశీదు కూడా అందజేశామన్నారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తుల్లో 3.27 లక్షల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని, మిగిలిన వాటిని కూడా వీలైనంత త్వరగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

# ధోనీ రికార్డు తెరమరుగు

- ఇంగ్లాండ్‌తో లీడ్స్ టెస్టులో రిషబ్ పంత్ అద్భుత శతకం
- 146 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో సెంచరీ పూర్తి
- టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత వికెట్ కీపర్‌గా ధోనీ రికార్డు బద్దలు
- ఇంగ్లాండ్‌లో మూడు టెస్టు సెంచరీలు చేసిన ఏకైక విదేశీ వికెట్ కీపర్ పంత్

**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

ఇంగ్లాండ్‌తో జరుగుతున్న లీడ్స్ టెస్టు మ్యాచ్‌లో భారత యువ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ అద్భుత శతకంతో కదం తొక్కాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయిన పంత్, ఇంగ్లాండ్ గడ్డపై తనదైన దూకుడైన ఆటతీరుతో చెలరేగిపోయాడు. టెస్టు మ్యాచ్ రెండో రోజైన శుక్రవారం, పంత్ కేవలం 146 బంతుల్లోనే 10 ఫోర్లు, 4 భారీ సిక్సర్ల సహాయంతో తన సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఆఫ్ స్పిన్నర్ షోయబ్ బషీర్ బౌలింగ్‌లో ఒంటి చేత్తో సిక్సర్ బాది శతకం అందుకోవడం ఈ ఇన్నింగ్స్‌కే హైలైట్. 44వ టెస్టు ఆడుతున్న పంత్‌కు ఇది ఏడో టెస్టు శతకం కావడం విశేషం.

**ధోనీ రికార్డును అధిగమించిన పంత్**

ఈ సెంచరీతో రిషబ్ పంత్, భారత క్రికెట్ దిగ్గజం మహేంద్ర సింగ్ ధోనీ పేరిట ఉన్న ఒక అరుదైన రికార్డును బద్దలు కొట్టాడు. టెస్టు క్రికెట్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన భారత వికెట్ కీపర్ బ్యాటర్‌గా పంత్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. ధోనీ తన కెరీర్‌లో 90 టెస్టు మ్యాచ్‌లు ఆడి 6 సెంచరీలు సాధించగా, అవన్నీ ఆసియాలోనే కావడం గమనార్హం. కాగా, పంత్ కేవలం 44 టెస్టుల్లోనే 7 సెంచరీలు బాది ఈ ఘనతను అందుకున్నాడు. ఇందులో మూడు సెంచరీలు ఇంగ్లాండ్‌లోనే నమోదు కాగా, దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా దేశాల్లో కూడా ఒక్కో శతకం సాధించాడు. ఈ ప్రదర్శనతో భారత జట్టు రెగ్యులర్ వైస్ కెప్టెన్‌గా తన తొలి మ్యాచ్‌లోనే పంత్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్ ఆడాడు.

**ఇంగ్లాండ్‌లో పంత్ అరుదైన ఘనత**

ఇంగ్లాండ్ గడ్డపై పంత్ నెలకొల్పిన రికార్డు మరింత ప్రత్యేకం. ఇప్పటివరకు ఏ విదేశీ వికెట్ కీపర్ కూడా ఇంగ్లాండ్‌లో ఒకటి కంటే ఎక్కువ టెస్టు సెంచరీలు చేయలేదు. అలాంటిది పంత్ ఏకంగా మూడు శతకాలు బాది చరిత్ర సృష్టించాడు. 2018లో ఇంగ్లాండ్‌లోనే తన టెస్టు అరంగేట్రం చేసిన పంత్, అదే పర్యటనలోని చివరి టెస్టులో కూడా శతకంతో మెరిసిన సంగతి తెలిసిందే. టెస్టుల్లో పంత్ ఎనిమిది సార్లు 90 నుంచి 99 పరుగుల మధ్య అవుటవడం అతని దూకుడైన ఆటకు నిదర్శనం. గత ఏడాది న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో కూడా 99 పరుగుల వద్ద వెనుదిరిగాడు. ఆస్ట్రేలియా పర్యటనలో ఆశించినంతగా రాణించలేకపోయిన పంత్, ఈ సెంచరీతో ఘనంగా పుంజుకున్నాడు.

**ప్రపంచ వికెట్ కీపర్లలో పంత్ స్థానం**

ప్రపంచ క్రికెట్‌లో వికెట్ కీపర్‌గా అత్యధిక టెస్టు సెంచరీలు చేసిన వారి జాబితాలో ఆస్ట్రేలియా దిగ్గజం ఆడమ్ గిల్‌క్రిస్ట్ 17 శతకాలతో అగ్రస్థానంలో ఉన్నాడు. జింబాబ్వే మాజీ కెప్టెన్ ఆండీ ఫ్లవర్ 12 సెంచరీలతో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. 1929 నుంచి 1939 వరకు ఇంగ్లాండ్ తరపున ఆడిన లెస్ ఎమ్స్ 8 సెంచరీలు చేశాడు. దక్షిణాఫ్రికా స్టార్ ఏబీ డివిలియర్స్, ఇంగ్లాండ్ మాజీ కీపర్ మాట్ ప్రయర్, శ్రీలంక లెజెండ్ కుమార్ సంగక్కర, న్యూజిలాండ్ ఆటగాడు బీజే వాట్లింగ్ కూడా వికెట్ కీపర్లుగా పంత్‌తో సమానంగా 7 టెస్టు సెంచరీలు సాధించారు. పంత్ ప్రస్తుత ఫామ్ కొనసాగిస్తే మరిన్ని రికార్డులు బద్దలు కొట్టడం ఖాయమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.




# గిరిజన మహిళపై దాడి.. తీవ్రంగా స్పందించిన కేటీఆర్

- బూర్గంపాడులో గిరిజన మహిళపై దాడిని ఖండించిన కేటీఆర్
- ఇది ముఖ్యమంత్రి పాలన తీరుకు నిదర్శనమని విమర్శ
- ఇలాంటి సీఎం ఉంటే రాజ్యాంగం ఎలా అమలవుతుందని ప్రశ్న
- రాహుల్, ప్రియాంక, ఖర్గేలకు కేటీఆర్ సూటి ప్రశ్నలు
- దేశ మహిళలకు ఇదేనా కాంగ్రెస్ ఇచ్చే గౌరవమని నిలదీత

**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని బూర్గంపాడు మండలంలో గిరిజన మహిళపై జరిగిన దాడి అత్యంత అమానుషమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ దురదృష్టకర సంఘటన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనా విధానానికి, పరిపాలన తీరుకు అద్దం పడుతోందని ఆయన విమర్శించారు.

ఈ ఘటనపై స్పందించిన కేటీఆర్, రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. "ఇటువంటి వ్యక్తి ముఖ్యమంత్రిగా కొనసాగితే రాష్ట్రంలో రాజ్యాంగం, చట్టబద్ధమైన పాలన ఎలా అమలవుతుంది?" అని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళల భద్రత, గిరిజనుల హక్కుల పరిరక్షణ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకత్వం పైనా కేటీఆర్ విమర్శలు సంధించారు. "రాహుల్ గాంధీ దేశ ప్రజలకు ఇస్తున్న హామీ ఇదేనా? ప్రియాంక గాంధీ దేశంలోని మహిళలకు ఇలాంటి గౌరవాన్నే కోరుకుంటున్నారా? కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రస్తావించే సమానత్వం అంటే ఇదేనా?" అంటూ ఆయన వరుస ప్రశ్నలు వేశారు. బూర్గంపాడు ఘటన కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని బయటపెట్టిందని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## కౌశిక్ అరెస్ట్ పై హరీశ్ స్పందన...
### కేటీఆర్ ను కూడా ఇబ్బంది పెడుతున్నారంటూ మండిపాటు

- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్
- ఇది కక్ష సాధింపు చర్యేనన్న మాజీ మంత్రి హరీష్‌రావు
- రేవంత్ సర్కార్‌పై హరీష్‌రావు తీవ్ర విమర్శలు



**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

గ్రానైట్ క్వారీ వ్యాపారిని బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో అదుపులోకి తీసుకున్న సుబేదారి పోలీసులు, అనంతరం వరంగల్‌కు తరలించారు. ఈ అరెస్టుపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. కౌశిక్‌రెడ్డిపై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే దొంగ కేసు బనాయించి, ఉద్దేశపూర్వకంగా అరెస్టు చేశారని ఆయన మండిపడ్డారు.

సంగారెడ్డి జిల్లా జిన్నారంలో పటాన్‌చెరు నియోజకవర్గ రైతులకు రైతు భరోసా వెంటనే అందించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో హరీశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కేడీలు, బేడీల రాజ్యం నడుస్తోందని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేసీఆర్ అంటే భయం పట్టుకుందని, నిద్రలో కూడా ఆయన పేరే కలవరిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఫార్ములా వన్ రేసును రాష్ట్రానికి తీసుకొచ్చిన కేటీఆర్‌ను కూడా ప్రస్తుత ప్రభుత్వం సతాస్తోందని మండిపడ్డారు. శని, ఆదివారాల్లో అరెస్టులు చేయవద్దని హైకోర్టు పలుమార్లు చెప్పినా, కౌశిక్‌రెడ్డి విషయంలో పోలీసులు పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుత ప్రభుత్వం సీఎం కుర్చీ విలువను కూడా తీస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి 14 రోజుల రిమాండ్..

- క్వారీ యజమాని మనోజ్ రెడ్డి బెదిరింపు కేసులో అరెస్ట్
- 14 రోజుల రిమాండ్ విధించిన కాజీపేట లోని రైల్వే కోర్టు
- ఖమ్మం జైలుకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్న పోలీసులు



**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

క్వారీ యజమాని మనోజ్ రెడ్డిపై బెదిరింపు కేసులో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డికి కాజీపేట లోని రైల్వే కోర్టు 14 రోజులు రిమాండ్ విధించింది. ఇరు వాదనలు విన్న జడ్జి నాగలీల సుస్మిత 14 రోజుల రిమాండ్ విధించారు. కౌశిక్ రెడ్డిని ఖమ్మం జైలుకు తరలించేందుకు పోలీసులు ఏర్పాట్లు చేస్తున్నారు. పటిష్ట భద్రత నడుమ కౌశిక్ రెడ్డిని ఖమ్మం తరలించనున్నారు. అర్ధరాత్రి అరెస్ట్ అనంతరం.. ఉదయం నుంచి సుబేదారి పీఎస్ దగ్గర హైడ్రామా కొనసాగతోంది పాడి కౌశిక్‌రెడ్డి క్వారీ యజమాని భయభ్రాంతులకు గురి చేశారని.. అతడికి రిమాండ్ విధించాలంటూ పీపీ వాదించారు.

క్వారీ యజమాని మనోజ్ రెడ్డి కుటుంబ ఇప్పటికీ భయపడుతోందని ప్రభుత్వ అడ్వకేట్ తెలిపారు. మరోవైపు.. ఇది కక్ష సాధింపు కేసు గానే పరిగణించాలంటూ బీఆర్ఎస్ లీగల్ టీం వాధించింది. మొదట ఎఫ్ఐఆర్‌లో నాన్ బెయిలబుల్ సెక్షన్లు లేవంటూ డిఫెన్స్ లాయర్ వాదించారు. 308 సెక్షన్ 4ని తర్వాత మార్చి ఫైవ్ చేయడంతో నాన్ బెయిలబుల్ కేసుగా మార్చారని లీగల్ టీం కోర్టుకు వెల్లడించింది. కక్ష సాధింపు కేసు అయినందున పాడి కౌశిక్ రెడ్డికి రిమాండ్ విధించవద్దని.. లీగల్ టీం వాధించింది. ఇరు వాదనలు విన్న కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

## కౌశిక్ రెడ్డి బ్లాక్ మెయిల్ చేశాడు...
### ఆయనను దేశం దాటించే ప్రయత్నం జరిగింది

- కౌశిక్ రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్, హరీశ్ పై బల్మూరి వెంకట్ ఆగ్రహం
- పైసల కోసమే కౌశిక్ రెడ్డి బ్లాక్‌మెయిల్ చేశారని ఆరోపణ
- బనకచర్ల విషయంలో కేటీఆర్, హరీశ్ లకు బల్మూరి సవాల్



**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

హుజూరాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు ఖండించడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కౌశిక్ రెడ్డి డబ్బుల కోసం దందాలు చేస్తూ పట్టుబడ్డారని ఆరోపించారు. అలాంటి వ్యక్తికి కేటీఆర్, హరీశ్ మద్దతు పలకడం సిగ్గుచేటని విమర్శించారు.

కౌశిక్‌రెడ్డి ప్రజా సమస్యలపై పోరాడి అరెస్ట్ కాలేదని, క్రషర్ యజమానులను డబ్బుల కోసం బ్లాక్‌మెయిల్ చేసినందుకే తెలంగాణ పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారని బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు. కౌశిక్‌రెడ్డి చరిత్ర మొత్తం బ్లాక్‌మెయిలింగ్, ప్రజలను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి ఎంతో మంది నిరుద్యోగుల నుంచి కౌశిక్‌రెడ్డి డబ్బులు వసూలు చేశారని అన్నారు.

ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితులను విదేశాలకు పంపినట్లే, కౌశిక్‌రెడ్డిని కూడా దేశం దాటించే ప్రయత్నం జరిగిందని సంచలన ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యే ఒక బ్లాక్‌మెయిలర్ అని తెలిసి హుజూరాబాద్ ప్రజలు తీవ్ర ఆవేదన చెందుతున్నారని వ్యాఖ్యానించారు. ఆయన్ను గెలిపించినందుకు వారు ఇప్పుడు పశ్చాత్తాప పడుతున్నారని చెప్పారు.

కేటీఆర్, హరీశ్ ఇప్పటికైనా దొంగలకు మద్దతు ఇవ్వడం మానుకోవాలని బల్మూరి వెంకట్ హితవు పలికారు. మీరు చేసిన దొంగతనాలు కూడా త్వరలోనే బయటపడతాయని అన్నారు. ఈ కారణగానే బనకచర్ల విషయంలో బావ, బామ్మర్దులు ముందుగానే మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. బనకచర్ల విషయంలో వైసీపీ అధినేత జగన్ తో కేటీఆర్, హరీశ్ లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. మీకు దమ్ము, ధైర్యం ఉంటే బనకచర్ల విషయంపై ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు.

## జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్‌లో భారీగా బదిలీలు

- జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్‌లో భారీగా బదిలీలు
- ఖాళీగా ఉన్న పోస్టింగ్‌లతో పాటు పలువురు ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్ల బదిలీలు
- పారదర్శకత కోసం మార్పులు




**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

హైదరాబాద్ బల్దియా పరిధిలోని టౌన్ ప్లానింగ్ శాఖలో శుభ్రపరిచే చర్యలకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ శ్రీకారం చుట్టారు. అధికారులపై వస్తున్న అవినీతి ఆరోపణలు, కొందరిపై ఏసీబీ వలలో చిక్కిన ఘటనల నేపథ్యంలో శనివారం మొత్తం 27 మంది అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పుల్లో 13 మంది అసిస్టెంట్ సిటీ ప్లానర్లు (ACP), 14 మంది సెక్షన్ ఆఫీసర్లు ఉన్నారు. కొన్ని చోట్ల ప్రమోషన్లు కూడా ఇచ్చారు. పని తీరును దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం టౌన్ ప్లానింగ్‌లో పారదర్శకతకు బాటలు వేస్తుందని భావిస్తున్నారు.

**కీలక బదిలీలు ఇలా:**

కృష్ణమూర్తి (మెహదీపట్నం) ఉప్పల్
పావని (కార్వాన్) సికింద్రాబాద్
సుధాకర్ (SO) ACP, చంద్రయాన్ గుట్ట
లాలప్ప (తాండూర్) శేరిలింగంపల్లి జోన్
జీషన్ (SO) ACP, కూకట్‌పల్లి
భానుచందర్ (చంద్రయాన్ గుట్ట) సంతోష్‌నగర్
మంజుల సింగ్ (గోషామహల్) కులీ కుతుబ్ షా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ
స్వామి (సంతోష్‌నగర్) మెహదీపట్నం

**సెక్షన్ ఆఫీసర్ల మార్పులు:**

రమేష్ (SO) కుత్బుల్లాపూర్ నుండి చందానగర్
అగ్బర్ అహ్మద్ (SO) హయత్‌నగర్ నుండి శేరిలింగంపల్లి
సురేష్ కుమార్ (SO) ఉప్పల్ నుండి జూబ్లీ హిల్స్
మహేందర్ (SO) ఫలక్నుమా నుండి ఘోషామహల్
తుల్జాసింగ్ గాజులరామారం నుండి ఉప్పల్
BV ప్రకాష్ కార్వాన్ నుండి మెహదీపట్నం
ముకేష్‌సింగ్ చార్మినార్ నుండి గాజుల రామారం

ఈ బదిలీలతో పాటు ఖాళీల భర్తీ, పనితీరు ఆధారంగా ప్రమోషన్లను బల్దియా చేపట్టింది. ప్రజావాణిలో అధిక ఫిర్యాదులు టౌన్ ప్లానింగ్ విభాగంపై రావడంతో, ఇకపై ప్రజల సమస్యలు తక్షణమే పరిష్కారమవుతాయన్న ఆశలు వ్యక్తమవుతున్నాయి. కమిషనర్ ఆర్వీ కర్ణన్ అధికారులందరికీ వ్యక్తిగతంగా బదిలీ ఉత్తర్వులు అందజేశారు. ఈ చర్యలు టౌన్ ప్లానింగ్ శాఖపై ప్రజల నమ్మకాన్ని పునరుద్ధరించేందుకు కీలకమవుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

# సీసీటీవీ ఫుటేజీని విడుదల చేయలేమన్న ఈసీ..

- మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సీసీ ఫుటేజీలను బహిర్గతం చేయాలని విపక్షాలు డిమాండ్..
- అలా చేయడం చట్టవిరుద్ధం.. ఓటర్ల గోపత్యకు భంగం కలిగించినట్లు అవుతుంది: ఎన్నికల సంఘం..
- సీసీ ఫుటేజీ ఇవ్వడం కుదరదని తెలిపి ఈసీ.. తీవ్రంగా మండిపడిన కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ..




**మహారాష్ట్ర జూన్ 21(సిద్దిపేట పవర్):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజీని రిలీజ్ చేయాని విపక్షాలు గతకొంత కాలంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎలక్షన్ కమిషన్ ఇవాళ (జూన్ 21న) కీలక ప్రకటన చేసింది. ఓటింగ్ కేంద్రాల వెబ్ కాస్టింగ్‌కు సంబంధించిన సీసీ ఫుటేజ్‌లను బహిరంగ పేర్చలేమని తేల్చి చెప్పింది. అలాంటి వీడియో కంటెంట్‌ను షేర్ చేయడం వల్ల ఓటర్ల గోప్యతకు భంగం కలుగుతుందని పేర్కొంది. అంతేగాక, ప్రజాస్వామ్య ప్రక్రియకు సైతం ప్రమాదం వాటిల్లుతుందని తెలిపింది. సీసీ ఫుటేజీని విడుదల చేయాలనే డిమాండ్లు పారదర్శకతను ప్రోత్సహించేలా ఉన్నప్పటికీ, అవి ప్రతికూలమైవని, చట్టబద్ధంగా కుదరదని చెప్పుకొచ్చింది ఈసీ.

అయితే, సీసీ ఫుటేజీని బహిర్గతం చేయడమంటే.. 1950, 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంతో పాటు సుప్రీంకోర్టు సూచనలను ఉల్లంఘించడమే అవుతుందని ఎన్నికల సంఘం చెప్పుకొచ్చింది. ఇక, ఈసీ ప్రకటనపై కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రంగా మండిపడ్డారు. సమాధానాలు చెప్పాల్సిన వాళ్లే ఆధారాలను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని తెలిపాం.. ఓటరు లిస్టు? దానిని మెషిన్‌రీడబుల్ ఫార్మాట్‌లో అందించరు.. సీసీ ఫుటేజ్ దాచడానికి చట్టంలో మార్పులు చేశారు.. ఎన్నికల ఫోటోలు, వీడియోలు ఏడాది పాటు ఉంచే బదులు వాటిని కేవలం 45 రోజుల్లోనే తొలగిస్తారని తెలిపారు. దీని ద్వారా మ్యాచ్ ఫిక్సింగ్ అయినట్టు క్లియర్ గా తెలుస్తుందని విమర్శలు గుప్పించారు.

## హరీశ్ రావుతో ముఖ్యమంత్రి
# రేవంత్ చర్చకు సిద్ధమా?

- **సాగునీటి రంగం, నదీజలాలపై హరీశ్‌రావుతో చర్చకు సీఎం రావాలని దాసోజు శ్రవణ్ సవాల్**
- **ఎంపీ రవిచంద్రనే తట్టుకోలేని సీఎం, కేసీఆర్, హరీశ్ రావులను ఎలా ఎదుర్కొంటారని ఎద్దేవా**
- **18 నెలలుగా గత ప్రభుత్వాన్ని నిందించడమే తప్ప, రేవంత్ చేసిందేమీ లేదని విమర్శ**
- **ముందు బనకచర్ల ఆపాలని, కేసీఆర్ సాయం చేస్తారని వ్యాఖ్య**
- **గోదావరి జలాలపై సీఎం వ్యాఖ్యలు, కేసీఆర్‌పై విమర్శలు సరికాదని హితవు**

**హైదరాబాద్ జూన్ 21(సిద్దిపేట పవర్):**

తెలంగాణ రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, నదీజలాల పంపిణీ అంశం మరోసారి రాజకీయ దుమారం రేపుతోంది. ఈ కీలక విషయాలపై మాజీ మంత్రి హరీశ్‌రావుతో బహిరంగ చర్చకు సిద్ధమా అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరారు. రేవంత్ రెడ్డి తీరుపై ఆయన విమర్శలు గుప్పించారు.

హైదరాబాద్‌లో శనివారం దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ, సాగునీటి రంగంలో నెలకొన్న సమస్యలు, నదీజలాల వినియోగంపై మాజీ మంత్రి హరీశ్ రావుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన ఎంపీల సమావేశంలో తమ పార్టీ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర లేవనెత్తిన అంశాలకే ముఖ్యమంత్రి సరిగా సమాధానం చెప్పలేకపోయారని, అలాంటిది ఉద్యమనేత కేసీఆర్, అనుభవజ్ఞుడైన హరీశ్ రావులను ఎలా ఎదుర్కోగలరని ఆయన ప్రశ్నించారు. కేవలం పెద్దపెద్ద మాటలు చెప్పడమే కాకుండా, చేతల్లో కూడా చూపించాలని హితవు పలికారు.

ముందుగా బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలివెళుతున్న నీటిని ఆపాలని, అందుకు అవసరమైతే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సలహాలు, సహాయం తీసుకుంటే బాగుంటుందని శ్రవణ్ సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్నా, గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడం మినహా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కటైనా చెప్పుకోదగ్గ పని చేశారా అని ఆయన నిలదీశారు.

గోదావరి నదిలో వెయ్యి టీఎంసీల నీళ్లు చాలు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను దాసోజు శ్రవణ్ తప్పుబట్టారు. తెలంగాణ ప్రయోజనాల కోసం, నీటి హక్కుల కోసం ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన కేసీఆర్‌ను విమర్శించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం నిర్మాణాత్మక విమర్శలను స్వీకరించి, ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.




## ప్రోటోకాల్ పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటున్న కొత్త ప్రభాకర్ రెడ్డి – దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ తీవ్ర ఆరోపణలు



- **హరీష్ రావు కుట్రలో భాగమే కొత్త ప్రభాకర్ రెడ్డి డ్రామాలు.**
- **బిఆర్ఎస్ 10 సంవత్సరాలలో దుబ్బాక నియోజకవర్గానికి ఇచ్చిన ఇండ్లపై, వాటి నాణ్యత పై చర్చకు సిద్ధమా.**
- **కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రకటించాలి.**
- **దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 21** దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధిని నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రోటోకాల్ అనే పేరుతో కావాలనే అడ్డుకుంటున్నారని దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ ఆరోపించారు. అక్బర్ పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ కాపీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ నిన్నటి రోజున జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి సర్టిఫికెట్లు పంపిణీ అభివృద్ధి కార్యక్రమాలను రాజకీయ లబ్ధి కోసమే కొత్త ప్రభాకర్ రెడ్డి అడ్డుకుంటున్నారని విమర్శించారు.కొత్త ప్రభాకర్ రెడ్డి చేస్తున్న ఈ 'డ్రామాలు' అన్నీ మాజీ మంత్రి హరీష్ రావు పన్నిన కుట్రలో భాగమని ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకుంటున్నా హరీష్ రావు దుబ్బాకలో మాత్రం కొత్త ప్రభాకర్ రెడ్డితో ప్రోటోకాల్ పేరుతో డ్రామాలు చేయిస్తున్నారని ఆరోపించారు. దుబ్బాక నియోజకవర్గం ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పాతూరి వెంకటస్వామి గౌడ్ తెలిపారు.గత 10 సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం దుబ్బాక నియోజకవర్గానికి ఎన్ని ఇళ్లు మంజూరు చేసిందో, వాటి నాణ్యత పై సూటిగా సమాధానం చెప్పాలని సవాలు విసిరారు. దీనిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని తేదీని ప్రకటించాలని కొత్త ప్రభాకర్ రెడ్డిని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కసారి 3500 ఇండ్లను మంజూరు చేసింది. అది దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి పట్ల మా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనం అని చెప్పారు.దుబ్బాక అభివృద్ధి కోసం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అంకిత భావంతో పనిచేస్తున్నారని, ప్రజల అభ్యున్నతే తమ ముఖ్య లక్ష్యమని పాతూరి వెంకటస్వామి గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూడా వెల్లి దేవస్థానం డైరెక్టర్ వెలుపుల యాదగిరి ముదిరాజ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గడ్డం యాదగిరి, గోపరి లక్ష్మీ రమేష్, బొమ్మరపు సుకన్య ఎల్లం మరియు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కావేరి కోసం బనకచర్ల డ్రామా!



**మొదటిపేజీ తరువాయి**

డెవలప్‌మెంట్ ఏజెన్సీ' (ఎన్‌డబ్ల్యూడీఏ) 2024, ఏప్రిల్ 15వ తేదీన వెల్లడించిన ఎజెండాలో మేడిగడ్డ బరాజ్ విఫలమైందని పేర్కొన్నది.

దాని స్థానంలో గోదావరికావేరీ అనుసంధాన ప్రాజెక్టులో భాగం గా ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మించే ప్రతిపాదనను పొందుపరిచింది. వీలైతే ఇచ్చంపల్లి బరా జ్ నుంచి తెలంగాణ నీళ్లు తీసుకోవచ్చని సూ చించింది. అంటే, కాళేశ్వరం ప్రాజెక్టును కాలగర్భంలో కలపాలని ముందుగానే నిర్ణయించుకున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతుంది. ఈ కుట్రను గుర్తించిన బీఆర్ఎస్ గళం విప్పడంతో రాజకీయంగా దెబ్బతింటామని కాంగ్రెస్, బీజేపీ తెలుసుకొన్నాయి. చంద్రబాబును రంగంలోకి దింపి బనకచర్ల ప్రాజెక్టును తెరపైకి తెచ్చి కొత్త డ్రామాను కొనసాగిస్తున్నాయి. తాజాగా బనకచర్లను వ్యతిరేకిస్తున్నాం అని హైదరాబాద్‌లో చెప్పిన రేవంత్‌రెడ్డి, ఢిల్లీకి వెళ్లగానే ఇచ్చంపల్లికావేరీ లింకుపై చర్చిద్దామని కేంద్రం ముందు మోకరిల్లడమే కుట్రకు సాక్ష్యమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

ఆరు దశాబ్దాల పాటు కృష్ణాజలాల్లో తీరంగా నష్టపోయిన తెలంగాణ, ఇప్పుడు గోదావరి జలాల్లోనూ చారిత్రక అన్యాయానికి గురయ్యే ప్రమాదం పొంచి ఉన్నది. వాస్తవానికి ఈ కుట్ర ఐదేండ్ల కిందటే పురుడు పోసుకోగా, కేసీఆర్ ఉన్నంతవరకు అమలు కానీయలేదని చెప్తున్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దీనిని వ్యతిరేకించాల్సిందిపోయి, కేసీఆర్ ఆనవాళ్లను చెరిపివేయాలనే లక్ష్యంతో 'కావేరీ' వ్యూహంలో పావుగా మారుతున్నదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందు కు ఏడాదిన్నర కాలంలో జరిగిన నాటకీయ పరిణామాలే నిదర్శనమని స్పష్టం చేస్తున్నారు.

**డ్రామా-1: గోదావరి-కావేరీ అనుసంధానం**

తమిళనాడులోని కావేరీ బేసిన్ ఒట్టిపోయింది. గోదావరిజలాలను అక్కడికి తరలించి తమిళ రైతుల్ని ఆకర్షించి ఓట్లు దండుకోవాలనేది బీజేపీ వ్యూహం. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఐదేండ్ల కిందటనే ఈ వ్యూహానికి పదును పెట్టినా కేసీఆర్ హయాంలో ముందుకుపోలేకపోయారు. 2023 డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖలో కీలక బాధ్యతల్లో ఉన్న తెలంగాణ వ్యక్తి ఒకరు సీఎం రేవంత్‌రెడ్డితో భేటీ అయ్యారు. గోదావరికావేరీ అనుసంధానంపై చర్చించారు. ప్రాజెక్టుపై ముందుకుపోయేందుకు పావులు కదిపారు. దీనిని పసిగట్టిన 'నమస్తే తెలంగాణ' మన నీళ్లను తన్నుకుపోయేందుకు కుట్రలు మొదలయ్యాయని వరుస కథనాలు ప్రచురించింది. బీఆర్ఎస్ సైతం గళం విప్పడంతో ఆ అంశాన్ని పక్కనపెట్టారు.

**డ్రామా-2: మేడిగడ్డను పడావు పెట్టే కుట్ర**

మేడిగడ్డసమ్మక్క బరాజ్‌ల మధ్య ఇచ్చంపల్లి వద్ద బరాజ్ నిర్మించి అక్కడి నుంచి గోదావరిజలాలను కావేరీకి తరలించేలా కేంద్రం అలైన్‌మెంట్ రూపొందించింది. ఇది జరగాలంటే సాంకేతికంగా మేడిగడ్డ అడ్డుగా ఉంటుంది. అందుకే దానిని పునరుద్ధరించకుండా ఎన్‌డీఎస్ఏ, కమిటీలు, కమిషన్లు అంటూ ఏడాదిన్నరగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేస్తున్నది. ఇందుకు ఆధారాలు కూడా ఉన్నాయి. 15.4.2024న కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎన్‌డబ్ల్యూడీఏ 19వ టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశానికి ఎజెండా ఖరారు చేసింది. అందులో గోదావరికావేరీ అనుసంధాన ప్రాజెక్టులో మూడు అంశాలను పేర్కొన్నది. అందులో అత్యంత కీలకమైనది మేడిగడ్డ బరాజ్. ఈ బరాజ్ కుంగిపోయి వైఫల్యం చెందిన నేపథ్యంలో దాని దిగువన ఇచ్చంపల్లి బరాజ్ నిర్మించి కావేరీకి గోదావరిజలాలను తరలించాలని, అవసరమైతే తెలంగాణ అక్కడి నుంచి నీళ్లు వాడుకుంటుందనేది దాని సారాంశం. ఆ సమయంలో మేడిగడ్డ బరాజ్‌పై సాంకేతిక అధ్యయనాలు, విచారణలు కొనసాగుతున్నాయి. విచారణ పూర్తి కాకుండానే బరాజ్ వైఫల్యం చెందిందని, ఇచ్చంపల్లి బరాజ్ నిర్మించాలని ఎందుకు నిర్ణయించారన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**డ్రామా-3:రంగంలోకి చంద్రబాబు**

కాళేశ్వరంలోని మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించాలని బీఆర్ఎస్ పట్టుబడుతున్నది. తెలంగాణకు అన్యాయం చేస్తూ తమిళనాడుకు గోదావరిజలాలను ఎలా తన్నుకుపోతారంటూ ప్రశ్నిస్తున్నది. రాజకీయంగా కాంగ్రెస్, బీజేపీలను ఇది ఇరకాటంలోకి నెట్టింది. ఈ సమయంలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం వచ్చి ముఖ్యమంత్రిగా చంద్రబాబు వచ్చారు. దీంతో కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్లాన్ మార్చింది. తెలంగాణను ఎండబెట్టేందుకు చంద్రబాబు ఎప్పుడైనా సిద్ధమనేది తెలంగాణ సమాజానికి దశాబ్దాల అనుభవమే. అందుకే చంద్రబాబు రంగంలోకి దిగారు. పోలవరం ప్రాజెక్టు నుంచే గోదావరిజలాలను కావేరీకి తరలించేలా సహకరిస్తానంటూ కేంద్రానికి హామీ ఇచ్చారు. గోదావరి నీటిని కృష్ణా, పెన్నా బేసిన్లలో వాడుకునేలా బనకచర్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు.

**డ్రామా-4: బనకచర్ల పేరుతో కుట్రలు**

ఇచ్చంపల్లి దగ్గర బరాజ్ అని ముందు చెప్పిన కేంద్ర ప్రభుత్వం, ఇప్పుడు బనకచర్లను తెరమీదికి తేవడాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గమనించి అప్రమత్తం కావాలి. కానీ మేడిగడ్డ బరాజ్ పునరుద్ధరణ జరగొద్దన్న ఏకైక లక్ష్యంలో భాగంగా రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా మౌనం వహించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బనకచర్ల కుట్రను 'నమస్తే తెలంగాణ' బట్టబయలు చేస్తూ వరుస కథనాలు ప్రచురించింది. ఇదే సమయంలో తెలంగాణకు జరగబోతున్న చారిత్రక అన్యాయంపై బీఆర్ఎస్ కన్నెర్రజేసింది. అయినా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మౌనం వీడలేదు. మరోవైపు చంద్రబాబు ఏకంగా ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి బనకచర్ల కుట్ర నిజమేనని కుండబద్దలు కొట్టారు. ఎన్‌డబ్ల్యూడీఏ కూడా భాగస్వామ్య రాష్ట్రాలతో సమావేశానికి హైదరాబాద్ వేదికను ఖరారు చేసి అధికారికంగా లేఖలు పంపింది.

**డ్రామా5: కేంద్రం హామీ ఇచ్చిందని నాటకాలు**

బీఆర్ఎస్ ఒత్తిడితో ఎట్టకేలకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెర మీదకొచ్చి 'మేం అప్రమత్తంగానే ఉన్నాం. అసలు ఏపీ డీపీఆర్ సమర్పించలేదట. కేంద్ర మంత్రి నాకు స్వయంగా లేఖ రాశారు. మమ్మల్ని సంప్రదించనిది ముందుకుపోనని మాటిచ్చారు' అని తీరిగ్గా సెలవిచ్చారు. కానీ కేంద్రంలో బనకచర్ల నిర్మాణానికి పావులు శరవేగంగా ముందుకు కదిలాయి. ఏకంగా కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ ప్రాజెక్టు అనుమతుల్లో భాగమైన టీవోఆర్ (టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్) ఇచ్చింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరిని బీఆర్ఎస్ మరింత ఎండగట్టింది. మాజీ మంత్రి హరీశ్‌రావు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా బనకచర్ల కుట్రలను, తెలంగాణకు జరిగే అన్యాయాన్ని ప్రజల ముందుంచారు. దీంతో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల్లో బదనాం అవుతున్నామని గ్రహించి కొత్త డ్రామా మొదలు పెట్టింది.

**డ్రామా-6: అఖిలపక్ష ఎంపీల సమావేశం**

బనకచర్లపై రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అఖిలపక్ష ఎంపీల సమావేశం నిర్వహించింది. సాధారణంగా పార్లమెంట్ సమావేశాల్లో తప్ప ఎంపీలతో రాష్ట్ర ప్రభుత్వాలు అఖిలపక్షం నిర్వహించడం అరుదని నిపుణులు చెప్తున్నారు. పైగా ఎక్కడైనా అఖిలపక్ష సమావేశమంటూ రాష్ట్రంలోని పార్టీలకు సమాచారం ఇచ్చి, పలానా అంశంపై పార్టీ నుంచి హాజరుకావాలని కోరుతారు. కానీ బనకచర్లపై మాత్రం ఎంపీల అఖిలపక్షం నిర్వహించడం వెనుక అసలు కుట్ర దాగి ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బనకచర్ల ద్వారా కావేరీకి గోదావరిజలాల తరలింపు ప్రక్రియకు ఎలాంటి ఇబ్బంది కలగొద్దంటే 'కర్ర విరగొద్దుపాము చావొద్దు' అన్నట్లుగా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని మండిపడుతున్నారు. మరోవైపు ఇదే సమయంలో ఏపీ చంద్రబాబు మీడియా ముందుకొచ్చి తాను కాళేశ్వరంపై ఏనాడూ ఫిర్యాదు చేయలేదని రెండు నాల్కల ధోరణి ప్రదర్శించారు. కూర్చుని మాట్లాడుకుందాం... ప్రాజెక్టులు మీరూ కట్టుకోండి! నీళ్లు వాడుకోండి!! అని ఉచిత సలహాలిచ్చారు.

**డ్రామా-7:కేంద్రం ముందు మోకరిల్లడం**

అఖిలపక్షం తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష నేతలతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్రాన్ని కలిసి బనకచర్లపై అభ్యంతరం వ్యక్తం చేస్తే బాగుండేది. కానీ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆ అవకాశాన్ని ఇవ్వలేదు. కేవలం సీఎం, నీటిపారుదల శాఖ మంత్రి వెళ్లి కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. తెలంగాణకు చెప్పకుండా బనకచర్లపై ముందుకుపోమని హామీ ఇచ్చి, ఇప్పుడు తమకు తెలియకుండానే కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ టీవోఆర్‌ను ఎందుకు ఖరారు చేసిందని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జలశక్తి శాఖ మంత్రిని ప్రశ్నించాలి. కానీ అదేమీ జరగలేదు. పైగా బనకచర్ల అంశాన్ని అటకెక్కించి, ఇచ్చంపల్లి దగ్గర బరాజ్ నిర్మించి కావేరీకి నీళ్లు తీసుకుపోయే అంశంపై చర్చిద్దామంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఇది కేంద్రం ముందు మోకరిల్లడమే అని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బనకచర్లను అడ్డుకుంటామని అఖిలపక్ష సమావేశంలో చెప్పిన రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లిన తర్వాత చంద్రబాబుతో కూర్చుని బనకచర్లపై మాట్లాడేందుకు సిద్ధమని మీడియా చిట్ చాట్‌లో చెప్పడం ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**తెలంగాణ భవిష్యత్తు ఏమిటి..?**

ఇలా ఏడాదిన్నరగా చోటుచేసుకున్న పరిణామాలతో రాష్ట్ర జలహక్కులపై కత్తి వేలాడుతున్నదని సాగునీటి రంగ నిపుణులు పేర్కొంటున్నారు. అయితే దీనిని అడ్డుకొని, రాష్ట్ర ప్రయోజనాలను కాపాడే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వ కార్యాచరణ ఏమిటనేది అంతుబట్టడంలేదని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. మేడిగడ్డ బరాజ్‌ను పునరుద్ధరించి ప్రాణహితజలాలను వాడుకుంటారా? దిగువన పోలవరానికి వదిలిపెడతారా? అనే దానిపైనా ప్రభుత్వం స్పష్టతనివ్వాలని డిమాండ్ చేస్తున్నారు. గోదావరిపై ఏడాదిలో ఎన్ని రోజులు, ఎంత ఇన్‌ఫ్లో ఉంటాయనేది శాస్త్రీయంగా తేలలేదు. అయినా మోదీ ప్రభుత్వం కావేరీకి గోదావరి జలాలను తన్నుకుపోవడం, సందట్లో సడేమియాలా చంద్రబాబు ఏపీలోని కృష్ణా, పెన్నా బేసిన్‌కు గోదావరి జలాలను తరలించుకుపోవడాన్ని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సమర్థిస్తుందా? అని ప్రశ్నిస్తున్నారు.

# రైతుల ముసుగులో దళారులు దందా.

**రైతు బజార్ అధికారి వ్యవసాయ మార్కెట్ అధికారి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.**

**సిద్దిపేట పవర్ ప్రతినిధి:** రైతుల ముసుగులో దళారులు దందా కొనసాగిస్తున్నారు. కూరగాయలు పండించే అసలైన రైతులు విక్రయానికి నోచుకోవడం లేదు. చెమటోడ్చి శ్రమించి తనకున్న కొద్దిపాటి వ్యవసాయ భూమిలో కూరగాయలు ఆకుకూరలు పండిస్తే మధ్య దళారులు మార్కెట్ వద్ద కాపు కాసి వారి వద్ద కొనుగోలు చేసి తిరిగి దళారులకు కమిషన్ పై అమ్ముకుంటున్న పరిస్థితులు సిద్దిపేట రైతు బజార్లో కూరగాయల మార్కెట్ సమీపంలోని శంకర్ రావు హాస్పిటల్ ముందు గల రోడ్డులో జరుగుతుంది. ఇంత జరుగుతున్న అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తుంది. వందల మంది విక్రయించడానికి. కోట్ల రూపాయలు పెట్టి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు ఇష్టపడి కట్టించిన సమీకృత మార్కెటు దళారీ వ్యవస్థ చేయబట్టి మార్కెట్ యొక్క ఆర్థిక పరిస్థితి రోజుకింత దిగజారి పోతుందని మధ్యవర్తులు జీరో దందా ప్రభుత్వానికి ఆదాయం గండి కొడుతున్నారని మార్కెట్ ఏర్పాటు చేసినా ఫలితం లేదు. స్థానికులు వాపోయారు. తద్వారా అటువైపు వెళ్లే వాహనదారులు ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. ప్రధాన రహదారి పై ట్రాఫిక్ జామ్ అయిన ట్రాఫిక్ పోలీసులు కన్నెత్తి చూడడం లేదు.

**స్థానికులతో గొడవలకు దిగుతున్న దళారులు!!**

స్థానికుల వారి ఇంటి ముందు ప్రతిరోజు రణగణ ధ్వనులతో ఇబ్బంది పేడుతున్నారని ఇది ఏమిటీ అని ప్రశ్నించగా ఇంటి యజమానులపై ఇష్టానుసారంగా దుష్ప సలాడుతూ ఇల్లు అమ్మేసుకుని వెళ్లిపోండి మేము ఇలానే వ్యవహరిస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని స్థానికులు సరోజిని మణెమ్మ తెలిపారు.















# మలబార్ డైమండ్ షోను సద్వినియోగం చేసుకోవాలి




**21 జూన్ నుండి 26 జూన్ వరకు కస్టమర్ల చే ప్రారంభించారు.**

**సిద్దిపేట:** మలబార్ డైమండ్ షో ను సిద్దిపేట పట్టణ ప్రజలతో పాటు సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మలబార్ డైమండ్ స్టోర్ హెడ్ షరీక్ షరాఫ్, మేనేజర్ శివ, స్వామి, మార్కెటింగ్ హెడ్ వాజిద్ కోరారు. శనివారం సాయంత్రం వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద జ్యువెలర్స్ సంస్థ అయిన మలబార్ గోల్డ్ మరియు డైమండ్స్ సిద్దిపేట షో రూమ్ లో మైన్ డైమండ్ షోని ప్రారంభించినట్లు వారు తెలిపారు. కస్టమర్ల మన్ననలు అందుకున్నటువంటి సిద్దిపేట మలబార్ గోల్డ్ మరియు డైమండ్ స్టోర్లో జూన్ 21 నుంచి 26 వరకు ఈ డైమండ్ షో కొనసాగుతుందని ఈ సమయంలో 10% అడ్వాన్స్ ముందుగా చెల్లించి బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ చేసిన రోజు లేదా కొనుగోలు చేసిన రోజు కానీ ఈ ధర తక్కువ ఉంటే ఆ ధర చెల్లించి 30% తగ్గింపుతో మీకు నచ్చిన డైమండ్సును కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.





## కాంగ్రెస్ తోనే సబ్బండా వర్గాలకు మేలు

- నియోజకవర్గంలో లబ్ధిదారులందరికీ పక్కాగా ఇందిరమ్మ ఇల్లు
- సీఎం రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మంత్రుల చిత్ర పాటలకు పాలభిషేకం
- నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ

**సిద్దిపేట ,జూన్21(సిద్దిపేట పవర్):**

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు సీఎం రేవంత్ రెడ్డి పేదోడి సొంత ఇంటి కళ నిజం చేస్తూ. రాష్ట్ర వ్యాప్తంగా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట నియోజకవర్గం లో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం. వివేక్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ ఇవ్వడం జరిగింది అందుకు కృతజ్ఞతగా సీఎం .రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు,ఇంచార్జ్ మంత్రి వర్యులు గడ్డం. వివేక్, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటలకు కాంగ్రెస్ క్యాంప్ ఆఫీస్ లో నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరి కృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే నీకు పేదోడు ప్రభుత్వమని కాంగ్రెస్ తోనే సబ్బండ వర్గాలకు మేలు జరుగుతుందని నియోజకవర్గంలో అర్హులైన లబ్ధిదారులందరికీ పక్కాగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని ప్రభుత్వ ప్రవేశపెట్టే పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమం లో జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, కౌన్సిలర్లు ఆలకుంట మహేందర్, టౌన్ అధ్యక్షులు అత్తు ఇమామ్ సాకి.ఆనంద్, ఎండి. రియాజ్, మార్క సతీష్, దాస అంజయ్య,చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ గయసుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## అల్వాల గ్రామంలో విషాదం చోటు చేసుకుంది

**దుబ్బాక నియోజకవర్గంమిరుదొడ్డి సిద్దిపేట పవర్జూన్ 21** సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల్ గ్రామంలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది అల్వాల గ్రామానికి చెందిన వాణి (32) గర్భిణీ స్త్రీ తన ప్రసవ సమయంలో తీవ్ర ఇబ్బంది గురై మగ బిడ్డకు జన్మనిచ్చి మరణించడం జరిగింది. ఈ సమాచారం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ వారి పార్థివ దేహానికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులు పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ ఎంపీపీ పోలీసు రాజు, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గుణ్ణమ్మగారి ప్రసాద్,నానమ్ గణేష్, నేరేటి బాబు, సీనియర్ నాయకులు కొత్త దేవి రెడ్డి, పరుశురాములు, కామోజీ అనురాధ తదితరులు పాల్గొన్నారు.



## తహశీల్దార్ లంచావతారం.. వీడియో వైరల్

**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 21(సిద్దిపేట పవర్ ):**

రాష్ట్రంలో అవినీతి అధికారులు మితిమీరి పోతున్నారు. సామాన్యుల నుంచి ముక్కుపిండి మరీ లంచాలు వసూలు చేస్తున్నారు. ఏసీబీ అధికారులు రాష్ట్రంలో అవినీతి అధికారులను రెడ్ హ్యాండెడ్గా పట్టుకుంటున్నా.. అధికారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. తాజాగా.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం తహశీల్దార్ లంచావతారానికి సంబంధించిన ఓ వీడియో వైరల్గా మారింది. తహశీల్దార్ రాజారావు నెల్లిపాక రెవెన్యూ పరిధిలోని భూపట్టా పాస్ బుక్కులో పేరు మార్చడం కోసం ఓ రైతు దగ్గర లంచం డిమాండ్ చేశాడు. దీంతో సదరు రైతు రూ. 7వేలు తీసుకుని తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లాడు. వీడియో కెమెరా ఆన్ చేసి సెల్ ఫోన్ జేబులో పెట్టుకొని ఎమ్మార్వో రాజారావుకు డబ్బులు ఇస్తూ వీడియో రికార్డు చేశాడు. ప్రస్తుతం ఈ వీడియో షోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వీడియోలో "రూ.7వేల ఇస్తావా.. ఇంకా ఎక్కువ ఇవ్వు అంటూ" సదరు అధికారి రైతు నుంచి డబ్బులు అడగడం కనిపిస్తోంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు ఏ విధంగా స్పందిస్తారో



# పోరాటమన్నది మనకు కొత్త కాదు " వొచ్చేది మన కెసిఆర్ ప్రభుత్వమే..

**రైతు ధర్నాలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 21**

ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారం లోకి వొచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజలను నిండా మోసం చేస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే, సిద్దిపేట జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఆధ్వర్యంలో జిన్నారంలో నిర్వహించిన రైతు ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. మాటలు ఎక్కువ చేతలు తక్కువ అన్నట్లు రేవంత్ సర్కార్ ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో తాను పోరాటం చేయడం మూలంగానే నియోజకవర్గం కు తన వంతుగా 1500 ఇళ్లు కేటాయించడం జరిగిందన్నారు.. నిన్న దుబ్బాకలో జరిగిన ఇందిరమ్మ పట్టాల సాక్షిగా రుణమాఫీ అయిందని మంత్రి గడ్డం వివేక్ అబద్దాలు అడారని, రుణమాఫీ పై చర్చకు సిద్దమేనా అని ఆయన సవాల్ విసిరారు..

బి ఆర్ ఎస్ శ్రేణులకు పోరాటం కొత్త కాదని, పోరాటం ద్వారానే కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ సాధించుకున్నామన్నారు..కెసిఆర్ హయాంలో ప్రతి రైతుకు రైతు బంధు ఇవ్వడం జరిగిందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల మీద ఆంక్షలు పెట్టడం సరికాదన్నారు..




## ఒక ఉన్నతమైన హోదాలో ఉండి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు..'

- దుబ్బాక అభివృద్ధి పైన కపట ప్రేమ నటిస్తున్న ఎమ్మెల్యే
- ఒక అప్పుడు మూడు ముక్కలు ఆట అని అబివృద్ధి కి కలిసి చేసుకుందాం అని చెప్పి ఇప్పుడు ఏమో అమాయక కార్యకర్తలను ఉసాగొల్పి అల్లరులు సృష్టిస్తుండు
- దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి
- దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 21**

ప్రోటోకాల్ పేరుతో నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకుంటున్నారని దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కరాటే మాస్టర్ బురాని శ్రీకాంత్ ఆరోపించారు. మాజీమంత్రి హరీష్ రావు కుట్రలో భాగంగానే ఈ డ్రామాలు జరుగుతున్నాయని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో దుబ్బాకకు మంజూరు చేసిన ఇళ్లపై చర్చకు సిద్ధమంటూ దుబ్బాక బి ఆర్ ఎస్ శాసనసభ్యులు కొత్త ప్రభాకర్రెడ్డికి సవాల్ విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వం 3500ఇళ్లను మంజూరు చేసిందన్నారు.






## తెలంగాణ ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతికిఘన నివాళులు అర్పించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూన్ 21**

సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కే. జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించిన దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహిస్తూ తెలంగాణ రావడం జయశంకర్ దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ జయశంకర్ సార్ తెలంగాణ ప్రపోజల్ కీలకపాత్ర వంచన జై శంకర్ సార్ కు నివాళులు అర్పించారు



## నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలి

**కొండపాక మండల బారాస అధ్యక్షులు నూనె కుమార్ యాదవ్**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూన్ 21**

నిరుపేదలు సిఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. శనివారం కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ , ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి సహకారంతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, గోనే శ్రీనివాస్ లతోకలిసి బారాస మండల అధ్యక్షుడు నూనెకుమార్ నలుగురు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు పోతుగంటి బాలయ్య 60000, పాశం విజయ 21000, దయ్యాల రేణుక 10000, గొడుగు నరసయ్య కు 5500 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద, మధ్య తరగతి కుటుంబాల వారు ఏదైనా అనారోగ్య బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్నట్లయితే డిశ్చార్జ్ అనంతరం సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థికంగా లబ్ధి పొందే అవకాశం ఉన్నదని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎర్రబోయిన కనకయ్య, ఎండి. మగ్ధుమ్, బస్వరాజు నవీన్ చంద్, పిండి పవన్, గిరాయపల్లి యాదగిరి, బొల్లారం ప్రశాంత్, పాశం రవీందర్, గుర్రాల రాజు, మెరుగు శివకుమార్, బాకి నవీన్, శ్రీకాంత్ ముదిరాజ్, కృష్ణమూర్తి నేత, తిరుపతి సాయి కిరణ్ ముదిరాజ్, మొత్కు హరీష్ ముదిరాజ్, గాదగోని రాకేష్ గౌడ్, ఆరెల్ల అఖిల్ గౌడ్, నీరటి ప్రవీణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు......



## ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య

**కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూన్ 21** ప్రభుత్వ అసమర్థత విదానాలను ప్రశ్నించే వాళ్ళను అరెస్టు చేసి గొంతు నొక్కడమే ప్రజాపాలన అని కెటిఆర్ సేన భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు వీసం భరత్ రెడ్డి అన్నారు ...శనివారం అయన మాట్లడుతూ హుజురాబాద్ ఎమ్మెల్యే ప్రశ్నించే గొంతుక పాడి కౌశిక్ రెడ్డి ని హైదారాబాద్ ఎయిర్పోర్ట్ లో అక్రమ అరెస్టు చెయ్యడాని తీవ్రం గా ఖండించారు ..ఎమ్మెల్యే కి , బిఆర్ఎస్ పార్టి నాయకులకు కేసులు కొత్త కాదని ప్రభుత్వానికి హెచ్చరించారు ...బేషరతుగా కౌశిక్ రెడ్డి కి విడుదల చేయాలని డిమండ్ చేశారు ..లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసనకార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు



## చట్టాలపై అవగాహన అవసరం




**సిద్దిపేట పవర్ , సిద్దిపేట అర్బన్:** లింగారెడ్డి పల్లి జిల్లా పరిషత్ హైస్కూలో మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవత మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. సీపీ ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన ఏ విధమైన ఇబ్బందులకు గురి చేసిన వెంటనే లాంటి సమస్య ఉన్న ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని సూచించారు. విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే, అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ప్రమీల, ఉపాధ్యాయులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళ కానిస్టేబుళ్లు శిరీష, మమత, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్యం

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:**

ప్రపంచ యోగ దినోత్సవ సందర్భంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల కళాశాల ఇబ్రహీం నగర్లో శనివారం ఉదయం విద్యార్థులు ఉపాధ్యాయ బృందం యోగ ఆసనాలు మెడిటేషన్ ఇతర కార్యక్రమాలు ఉపాధ్యాయ బృందంతో చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ సతీష్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ గుండీ ప్రవీణ్ ఉపాధ్యాయ బృందం బాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.





## మేదినీపూర్‌లో "కనువిప్పు"
# చైతన్య కార్యక్రమం

**కొండపాక, కుకునూరుపల్లి,జూన్ 21 (సిద్దిపేట పవర్):**

మండలంలోని మేదినీపూర్ గ్రామంలో శుక్రవారం కుకున్నూరుపల్లి పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో "కనువిప్పు"అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే సమయం సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్యగా ఉంటుందని, మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని చెప్పారు. మోటార్ సైకిల్ వాహనదారులు హెల్మెట్, కార్ వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా ప్రయాణించాలన్నారు.సైబర్ నేరాలపై కూడా చైతన్యం అవసరమని పేర్కొన్నారు.బ్యాంకు పేరుతో వచ్చే ఫోన్లను నమ్మవద్దని, వ్యక్తిగత డీటెయిల్స్ ఎవరికీ చెప్పరాదని, ఏదైనా నేరం జరిగితే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు భద్రతకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రజల సహకారం అవసరమన్నారు.కళాబృందం ఆధ్వర్యంలో నాటకాలు, పాటల ద్వారా మూఢనమ్మకాలు, మత్తు పదార్థాల వినియోగం, రాష్ డ్రైవింగ్ వల్ల కలిగే అనర్థాలపై ప్రజల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, యువత, ప్రజాప్రతి

# ప్రజలకు సరళమైన నాణ్యమైన వైద్యం అందించడమే ఐఎంఏ లక్ష్యం

**సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో నాన్ అలోపతి డాక్టర్ల దగ్గర అర్హతల కలిగిన డాక్టర్లు పని చేస్తూ వృత్తి విలువలకు భంగం కలిగించకూడదని ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్**

**సిద్దిపేట పవర్ చేర్యాల జూన్ 21**

చేర్యాల ప్రాంత ప్రజలకు నాణ్యమైన సరళమైన వైద్యాన్ని అందించడమే లక్ష్యంగా చేర్యాల డాక్టర్స్ అసోసియేషన్ కృషి చేస్తుందని చేర్యాల డివిజన్ డాక్టర్స్ అసోసియేషన్ ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రామగల్ల పరమేశ్వర్ అన్నారు. శనివారం చేర్యాల మండల కేంద్రంలోని జేఏసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎంతో కాలం నుంచి పెండింగ్ లో ఉన్నటువంటి డాక్టర్స్ అసోసియేషన్ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ కు అనుబంధంగా డాక్టర్స్ అసోసియేషన్ అనుబంధంగా ఏర్పడిందని తెలిపారు. ఈ అసోసియేషన్ వైద్య సేవలతో పాటు ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం ప్రజా సంఘాలు, కుల సంఘాలు, యువజన సంఘాలు ఏ రకంగా నైతే పనిచేస్తాయో ఈ అసోసియేషన్ కూడా ఆ విధంగా సేవలందిస్తుందని తెలిపారు. వృత్తి వైద్య పరంగా అర్హత కలిగిన డాక్టర్లకు ఎదురయ్యే ఇబ్బందుల పట్ల కూడా ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. ఆర్ఎంపీలు, పీఎంపీలు ఇతర వారెవరైనా ప్రజలపై ఎలాంటి దుష్ప్రభావం చూపకుండా ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే వారి పరిధిలోనే వైద్యం చేయాలని సూచించారు. అలోపతి అర్హత కలిగిన ఎంబిబిఎస్ ఆపై డిగ్రీలు కలిగిన డాక్టర్లు వృత్తి విలువలను సమాజంలో డాక్టర్లకు ఉన్న గౌరవాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ సర్టిఫికెట్ అనేది ఏళ్ల తరబడి ఎంతో కష్టపడి చదితే వచ్చిన సర్టిఫికెట్ అని అన్నారు. అర్హత లేని వారి దగ్గర వచ్చి పని చేయకూడదని సూచించారు. అర్హత కలిగిన క్వాలిఫైడ్ డాక్టర్లు ఎవరి నీడలో ఆధారపడకుండా స్వయం ప్రతిపత్తితో నలుగురికి ఉపాధి చూపించే ప్రయత్నంలో సొంతగా ఎదగాలని సూచించారు. అలాగే ఎంబిబిఎస్ తో పాటు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ చేసినటువంటి వైద్యులు అర్హత లేని ఆసుపత్రుల్లో కన్సల్టెంట్ గా వచ్చి పని చేస్తూ వృత్తి గౌరవానికి భంగం కల్పించకూడ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ చేర్యాల డివిజన్ ప్రధాన కార్యదర్శి తుంగ రఘునందన్ రాణా, ఉపాధ్యక్షులు ఏడెల్లి సంతోష్ కుమార్, డా. కే. బాలకిషన్, డా. సతీష్, డా. కాశెట్టి మంజుల, టీ. శ్వేతా పాల్గొన్నారు.




## రక్త దానం చేసి మానవత్వాన్ని ఏఆర్ కానిస్టేబుల్

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:**



హుస్నాబాద్ పట్టణానికి చెందిన వ్యక్తి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో బీ పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న ఏఆర్ కానిస్టేబుల్ విష్ణు వెంటనే స్పందించి సిద్దిపేట ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న అతని కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.



# నిందితులకు శిక్ష పడాల్సిందే..!

**సిద్దిపేట పవర్, సిద్దిపేట అర్బన్:** కోర్టు డ్యూటీ విధులు నిర్వహించే సిబ్బంది (సిడిఓ)తో కమిషనర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సిసిఎస్ ఇన్స్పెక్టర్ అంజయ్య, కోర్టు మానిటర్ ఎస్సై రాజేష్ అవగాహన కల్పించారు. కేసులలో శిక్షల శాతం (కన్విక్షన్ రేట్) పెంచాలి. కేసులలో నిందితులకు శిక్షలు పడేటట్టు కోర్టు కానిస్టేబుల్ కీలక పాత్ర వహించాలి. నాన్ బేలబుల్ వారెంట్స్ ఎగ్జిక్యూటివ్ చేయాలి. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్, ఎస్సీ ఎస్టీ ఫోక్సో మర్డర్, రాబరీ కేసులలో శిక్షల శాతం (కన్విక్షన్ రేట్) పెంచాలని , నిందితులకు శిక్షలు పడేటట్లు సాక్షులను మోటివేషన్ చేయాలని తెలిపారు. షెడ్యూల్ ప్రకారం తప్పకుండా కోర్టులో హాజరు పరచాలని సూచించారు. కోర్టు కానిస్టేబుల్ యూనిఫాం వేసుకుని కోర్టుకు వెళ్లాలని సూచించారు. నాన్ బేలబుల్ వారెంట్ వెంటనే ఎగ్జిక్యూట్ చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ట్రయిల్ బ్రేక్ కావద్దని తెలిపారు. నేరస్థులకు కేసులలో శిక్షలు పడితే నేరాలు తగ్గుముఖం పడతాయన్నారు. నేరస్తులలో మార్పు వస్తుందన్నారు. నేరస్తులకు శిక్షలు పడే విధంగా కోర్టు డ్యూటీ అధికారులు విధులు నిర్వహించాలన్నారు. సూచించారు. ఈ సమావేశంలో కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుళ్లు, హెడ్ కానిస్టేబుళ్లు, ఏఎస్ఐలు, కోర్టు లైజనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పైపు లైన్ మరమ్మతు చేసి, భగీరథ నీళ్ళు అందించండి

- మిషన్ భగీరథ నీళ్లు రావా...
- పట్టణంలో నాలుగు రోజులుగా సరఫరా కాని మిషన్ భగీరథ నీళ్లు...
- ఇబ్బందులు పడుతున్న పట్టణ జనం...
- పట్టించుకోని అధికారులు, అధికార ప్రజాప్రతినిధులు...
- బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేపడతాం....
- మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి...

**మెదక్ (సిద్దిపేట పవర్) ప్రతినిధి**



మెదక్ పట్టణంలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ మంచినీళ్లు సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు . శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్. మల్లికార్జున గౌడ్ పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ. ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లతో కలిసి అడిషనల్ కలెక్టర్ నాగేష్ కి వినతిపత్రం అందజేశారు. పైప్ లైన్ మరమ్మత్తు పనులు త్వరి గతిన పూర్తి చేసి మంచి నీటి సరఫరా చేయించాలని అడిషనల్ కలెక్టర్ నాగేష్ ని కోరారు...మెదక్ మున్సిపల్ పరిధిలో నాలుగు రోజులుగా మిషన్ భగీరథ నీళ్ళు రావడం లేదు. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆర్డబ్ల్యూఎస్ మున్సిపల్ అధికారులు అధికార ప్రజాప్రతినిధులు పట్టించుకున్న పాపాన పోలేరు, ఇది దురదృష్టకరమైన పరిస్థితి అని అన్నారు. కేసీఆర్ గారి 10 ఏళ్ల పాలనలో ఏలాంటి ఇబ్బంది లేదని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి సమస్యలు మొదలయ్యాయి అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకంపై ప్రస్తుత సర్కార్‌లో పర్యవేక్షణ కరువైంది. మిషన్ భగీరథకు సంబంధించి గ్రిడ్ లేదా ఇంట్రా నీటి సరఫరా ఆగిపోయినా సంబంధిత అధికారులు స్పందించడం లేదు. గతంలో ఐఏఎస్ అధికారి మిషన్ భగీరథ పథకాన్ని పర్యవేక్షించడంతో సక్రమంగా నీటి సరఫరా జరిగింది. ప్రస్తుతం ఏ అధికారి కూడా సక్రమంగా పర్యవేక్షించకపోవడంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. పైప్ లైన్ మరమ్మత్తు పనులు నాలుగు రోజులుగా కాకపోవడం అధికారుల సమన్వయ లోపం కనిపిస్తుంది అన్నారు. కనీసం ట్యాంకర్ల ద్వారా కూడా ప్రజలకు నీరు అందించలేకపోతున్నారు. అధికార ప్రజాప్రతినిధులు కూడా పట్టించుకున్న పాపాన పోలేరు కనీసం సంబంధిత అధికారులతో మాట్లాడి రిపేర్ అయిందా లేదా తెలుసుకోలేకపోతున్నారు. నాలుగు రోజుల నుండి మెదక్ పట్టణంలో తాగునీరు రాకపోవడం దురదృష్టకరం. రేపటిలోగా రిపేర్లు చేసి ప్రజలకు నీరు అందించాలి. లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, పట్టణ పార్టీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ మామిల్ల. ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్ లు విశ్వం,జయరాజ్, ఆర్కే శ్రీనివాస్, కిషోర్,మాయ.మల్లేశం,పట్టణ పార్టీ కొకన్వీనర్లు లింగారెడ్డి, జుబేర్ అహ్మద్, నాయకులు ప్రభు రెడ్డి, కాసాపురం మధు, జగదీష్, రవి, అమీర్, వేణు, రంజిత్,తరుణ్, తదితరులు ఉన్నారు.







# యోగాతో సంపూర్ణ వికాసం కలుగుతుంది





**సిద్దిపేట పవర్ సిద్దిపేట జూన్ 21**



సిద్దిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల మైదానంలో శనివారం ఉదయం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందేశాత్మకంగా జరిగింది. ప్రభుత్వ ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో, వ్యాస మహర్షి యోగ సొసైటీ , సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ , భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ ల నేతృత్వంలో జరిగిన వేడుకలో విభిన్న వర్గాల వారు ఉత్సాహంగా పాల్గొని యోగ విద్య పట్ల తమ ఆసక్తిని ప్రదర్శించారు. రాష్ట్ర అధ్యయన పరిషత్ సభ్యులు , ప్రముఖ యోగ గురువు , ఏషియన్ యోగాసన జడ్జ్ తోట సతీష్ ప్రపంచవ్యాప్తంగా నిర్వహించే ప్రోటోకాల్ యోగ ఆసనాలు , ప్రాణాయామంలను అతిథులు , సాధకులచే చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ కే. హైమావతి మాట్లాడుతూ యోగ సాధన జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. యోగాతో సంపూర్ణ వికాసం కలుగుతుందని చెప్పారు. భారతీయ యోగ సంపద అద్భుతమని చెప్పారు. ప్రపంచానికి మన యోగ దిక్సూచిగా వర్ధిల్లుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లాను ఆరోగ్య సిద్దిపేట జిల్లాను నిర్మించడానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలకు యోగా అందే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు . రాబోయే యోగా దినోత్సవం మరింత అద్భుతంగా మలచడానికి అవసరమైన తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. పాశ్చాత్య సంస్కృతి వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని అన్నారు. అవాంఛనీయ ఆహారాలతో అనారోగ్యాలు పెరుగుతున్నాయని చెప్పారు.యోగతో పాటు మితాహారం తీసుకుంటే మరింత ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ గరిమ అగర్వాల్ మాట్లాడుతూ ఎక్కడ యోగ సాధన ఉంటుందో అక్కడ దృఢమైన సమాజం నిలుస్తుందని చెప్పారు. మానసిక , శారీరక దృఢత్వం ఉన్నవారు అన్ని రంగాల్లో అద్భుతంగా పని చేయగలుగుతారని చెప్పారు. అందరిపై వివిధ రకాల ఒత్తిడిలు పెరుగుతున్నాయని ఈ క్రమంలో మానసిక ఒత్తిళ్ళని తగ్గించి మనసును ప్రశాంతంగా, దృఢంగా మలచడానికి యోగ అద్భుతంగా ఉపయోగపడుతుందని చెప్పారు. ప్రపంచానికి మన దేశం ఇచ్చిన అద్భుత కానుక యోగ అని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ మంజుల రాజనర్సు మాట్లాడుతూ యోగ సాధన ఆరోగ్యానికి చక్కటి మార్గమని చెప్పారు. ఆయుష్ నోడల్ ఆఫీసర్ ఉమాదేవి మాట్లాడుతూ యోగ విద్యను అందరికీ అందజేయడానికి తమ విభాగం పని చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం యోగ శిక్షకులను నియమించిందన్నారు .వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యోగ ఉత్సవ సమన్వయకర్త , సిద్దిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ , భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ అధ్యక్షులు తోట అశోక్ మాట్లాడుతూ ప్రపంచంలో పెరుగుతున్న వాయు, జల ,శబ్ద , ఆహార , ఆలోచనల కాలుష్యాల వల్ల



విలువైన సమయము , ఆరోగ్యము, డబ్బులు హరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ఎవరు యోగాకు దగ్గరవుతారో వారికి రోగాలు దూరం అవుతాయని చెప్పారు. కరోనా సమయంలో ఈ విషయం నిర్ధారణ అయినట్టు చెప్పారు. వ్యాస మహర్షి యోగా సొసైటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం విజయవంతం కావడానికి గత 15 రోజుల నుంచి వివిధ ప్రాంతాల్లో యోగా శిక్షణ శిబిరాలను నిర్వహించినట్టు చెప్పారు . సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి ఆదేశంతో సిద్దిపేట జిల్లా అధికారులు ఈ ఉత్సవంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ పల్వన్ కుమార్ , జిల్లా పంచాయతీ ఆఫీసర్ దేవకి , జిల్లా ట్రెజరీ ఆఫీసర్ చందు నాయక్ , డి పి ఆర్ ఓ రవికుమార్ , మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ , మున్సిపల్ కౌన్సిలర్లు పూర్ణిమ యాదవ్ , కాటం శోభ రఘురాం, దీప్తి నాగరాజ్ , మున్సిపల్ పూర్వ మాజీ చైర్మన్ కడవెరుగు రాజనర్సు , ప్రెస్ అకాడమీ పూర్వ సభ్యులు కే. అంజయ్య , జాతీయ యోగ న్యాయమూర్తి, ప్రముఖ యోగా శిక్షకురాలు తోట సంధ్య , జిల్లా ఆయుష్ విభాగం నోడల్ ఆఫీసర్ ఉమాదేవి డిప్యూటీ నోడల్ ఆఫీసర్ అనిల్ కుమార్ డిప్యూటీ నోడల్ ఆఫీసర్ అజీమ్ అహ్మద్ ,డాక్టర్ భాను తేజ డి పి యం, ఆయుష్ పారామెడికల్ స్టాఫ్ రమేష్, అజుముద్దీన్ వెంకటేశ్వర్లు, కే రమేష్ ,స్వామి , యోగా టీచర్స్ సాయి తేజ , మంజుల , వాసవి, కవిత , సురేష్, మనిషా , అర్చన, సంస్కార భారతి లక్కిరెడ్డి విజయ , గణేష్ నగర్ వైశ్య సంఘం అధ్యక్షులు పోకల రాజేశం , యోగ సంఘాల ప్రతినిధులు చిప్ప ప్రభాకర్ , రాజ్ కుమార్ , నర్సింగ్ కళాశాల లెక్చరర్స్ ప్రభుత్వ బాలికల హెచ్ఎం మనోహర్, ప్రభుత్వం నూతన ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు , ఫిజికల్ డైరెక్టర్లు సుజాత, కాటం శ్రీనివాస్, రాజ్మోహన్ గౌడ్, విద్యార్థులు తదితరులు ఉత్సవంలో పాల్గొన్నారు.